**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.29.10.2018.**

## <u>ఆటో మరియు బైకులను దొంగతనానికి పాల్పడిన కేసులో నిందితునికి జైలు శిక్ష మరియు జరిమాన</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెంబు.851/2017, 231/2018 మరియు 234/2018 సెక్షన్ 379 ఐ.పి.సి. మూడు** కేసులలో నిందితుడైన విశాఖపట్నం, పెందుర్తికి చెందిన మదగల విజయకుమార్(31)పై ది.29.10.2018న 2వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం రుజువైనందున నిందితునకు ఆరు నెలలు జైలు శిక్ష మరియు రూ.100 జరిమాన విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

యనమలకుదురు గ్రామానికి చెందిన కుమ్మర్తి బాలకృష్ణ అను అతను తనకు ఉన్నటువంటి బైకును ది.25.12.2017వ తేదిన ఉదయం 10.00 గంటలకు కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలోని పండిట్ నెహ్రూ బస్టాండ్ వద్దగల ఫ్రీపార్కింగ్‌లో పార్క్ చేసి కంపెనీ పని నిమిత్తం కోదాడ వెళ్ళి తన పనులను చూసుకుని తిరిగి సాయంత్రం 5.30 గంటలకు వచ్చి చూసుకొనగా పార్క్ చేసినటువంటి బైకును పై నిందితుడు దొంగిలించడం జరిగింది.

మరొక కేసులో విజయవాడ, భవానీపురం, ఆర్.టి.సి వర్క్‌షాపు రోడ్డులో నివాసం ఉంటున్న వెన్న బ్రహ్మ రెడ్డి అను అతను తనకు ఉన్నటువంటి బైకును ది.28.03.2018వ తేది ఉదయం 7.40 గంటల సమయంలో కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలోని పండిట్ నెహ్రూ బస్టాండ్ వద్దగల ఫ్రీపార్కింగ్‌లో పార్క్ చేసి తన అమ్మమ్మను బస్సు ఎక్కించుటకు వెళ్ళి తిరిగి మరలా వచ్చి బైకును చూడగా బైకును పై నిందితుడు దొంగిలించడం జరిగింది.

మరొక కేసులో విజయవాడ, కృష్ణలంక, శంకరమఠంకు చెందిన గల్లా సుబ్బారావు ది.30.03.2018వ తేదిన తనకు ఉన్నటువంటి ఆటోను రాత్రి 10 గంటల సమయంలో తన ఆటోను ఇంటి ముందు పార్క్ చేసి ఇంటిలో పడుకుని తిరిగి ది.31.03.2018వ తేది ఉదయం చూసుకొనగా తన ఆటోను పై నిందితుడు దొంగిలించడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన మూడు నేరాలపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు చేసి దర్యాప్తు నిమితం సిసిఎస్ పోలీసు వారికి పంపగా, సిసిఎస్ పోలీసు వారు దర్యాప్తులో భాగంగా నిందితుడైన విశాఖపట్నం, పెందుర్తికి చెందిన మదగల విజయకుమార్(31)ను సిసిఎస్ పోలీసు వారు అరెస్ట్ చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన విశాఖపట్నం, పెందుర్తికి చెందిన మదగల విజయకుమార్(31)పై కేసు నిరూపించ బడటంతో, 2వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి జి.రాజేశ్వరి గారు, ఈ రోజు అనగా ది.29.10.2018న నిందితునకు మూడు కేసులలో ఆరు నెలలు జైలు శిక్ష మరియు రూ.100 జరిమాన విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున శ్రీమతి ఆర్.గీత గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో సాక్షులను విచారించడం జరిగింది.

---xx---